క్లుప్తంగా

వందేభారత్ రైలు గూడూరులో ఆపాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

గూడూరు: వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు గూడూరులో ఆపాలని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. విజయవాడ రైల్వే డివిజన్ డీఆర్‌యూసీసీ సభ్యుడు శ్యామ్‌యాదవ్‌తో కలసి ఆయన శుక్రవారం సాయంత్రం గూడూరు రైల్వే జంక్షన్‌లో విలేకరులతో మాట్లాడారు. గూడూరు రైల్వే జంక్షన్ అయిన కారణంగా గూడూరు నుంచి చెన్నై ఇతర ప్రాంతాలకు వెళ్లే వారితోపాటు, గూడూరు, పరిసర ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు గూడూరులో ఆపేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం తరఫున కేంద్రాన్ని కోరుతున్నామని ఆయన తెలిపారు. ఆయన వెంట స్టేషన్ మాస్టర్ వెంకటేశ్వరరావు తదితరులుఉన్నారు.

అభినందనీయం



మాట్లాడుతున్న ఎస్వీబీసీ చైర్మన్ సాయికృష్ణ యాచేంద్ర

వెంకటగిరి: వైఎస్సార్‌సీపీ శ్రేణులకు అందుబాటులో ఉండేలా పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయ నిర్మాణం చేపట్టడం అభినందనీయమని ఎస్వీబీసీ చైర్మన్ డాక్టర్ వీబీ సాయికృష్ణ యాచేంద్ర తెలిపారు. శుక్రవారం ఆయన నేదురుమల్లి బంగ్లా ఆవరణలోని పార్టీ కార్యాలయ నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సువిశాలమైన స్థలంలో పట్టణానికి చేరువలో అధునాతన సౌకర్యాలతో వైఎస్సార్ సీపీ కార్యాలయం త్వరలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు నేదురుమల్లి చేస్తున్న కృషి హర్షణీయమన్నారు. వైఎస్సార్ సీపీ ప్రచారవిభాగం తిరుపతి జిల్లా అధ్యక్షుడు నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, సీనియర్‌నేత బండి రమేష్‌రెడ్డి, కౌన్సిలర్ ఎంఏ నారాయణ, ఏఎంసీ డైరెక్టర్ జలగం కామాక్షి తదితరులు పాల్గొన్నారు.

బల్లవోలులో ఉద్రిక్తత

చిల్లకూరు: సిలికా లీజుదారులు, రైతులకు మధ్య వివాదం నెలకొన్న విషయంలో శుక్రవారం మరోసారి బల్లవోలులో ఉద్రిక్తత నెలకొంది. స్థానికులు కథనం మేరకు.. బల్లవోలు గ్రామానికి చెందిన పది మంది దళిత మహిళలకు చెందిన సాగు భూములను ఇటీవల గనులశాఖ ద్వారా లీజుదారులు సిలికా తవ్వకాలకు అనుమతులు సాధించారు. వారు ఈ క్రమంలో తవ్వకాలు చేపట్టడానికి ఇటీవల ఆ భూముల వద్దకు వెళ్లగా వివాదం నెలకొంది. దీంతో లీజుదారులు కోర్టుకు వెళ్లి అడ్డంకులు లేకుండా ఉండేందుకు అనుమతులు పొందారు. ఈ క్రమంలో మరోసారి పోలీసుల సాయం తీసుకుని లీజుదారులు భూమిలోకి దిగేందుకు ప్రయత్నించగా రైతులు, గ్రామస్తులు వారిని అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య వివాదం నెలకొనే సమయంలో పోలీసులు కల్పించుకున్నారు. కోర్టు నిబంధనలు అతిక్రమిస్తే మీపై కేసు నమోదు చేయాల్సి వస్తుందని గ్రామస్తులను హెచ్చరించారు. దళితులు మాత్రం తమపై కేసులు నమోదు చేసినా ఇబ్బంది లేదని, భూములు మాత్రం వదులుకునే ప్రసక్తే లేదని అన్నారు. ఈ విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన పోలీసు ఉన్నతాధికారులతో చర్చించి, పోలీసులను అక్కడ నుంచి వెనక్కి పంపారు. దీంతో ప్రస్తుతం వివాదం సద్దు మణిగింది.

పైప్‌లైన్‌కు రంధ్రంతో నీటి వృథా



రోడ్డుపై ప్రవహిస్తున్న నీరు

సైదాపురం: రోడ్ల తాత్కాలిక మరమ్మతు పనుల్లో భాగంగా రహదారికిరువైపులా ఉన్న మట్టిని శుక్రవారం జేసీబీతో తొలగించే క్రమంలో ఆ మార్గంలో ఉన్న పైపులైన్‌కు రంధ్రం పడింది. దీంతో నీరు వృథా అవుతోంది. నీటి వృథాను అరికట్టేందుకు ఎంత ప్రయత్నించినా వీలుకాక పోవడంతో నీరంతా సైదాపురం బస్టాండ్ మార్గంలో ప్రవహిస్తోంది. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ ఏఈ గిరి సంబంధిత అధికారులకు సమాచారం అందజేశారు.

99.28 శాతం పింఛన్ల పంపిణీ

దొరవారిసత్రం: మండలంలోని 4,877 మంది పింఛన్ దారులకు గాను శుక్రవారం నాటికి 4,842 మందికి పింఛన్ నగదు అందజేసి 99.28 శాతం సాధించినట్టు స్థానిక ఎంపీడీఓ సింగయ్య తెలిపారు. వలంటీర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, లబ్ధిదారులకు నగదు అందజేశారని చెప్పారు.

పీజీ విద్యార్థులకు శిక్షణ

శ్రీకాళహస్తి: జాతీయ వైద్యశాఖ కమిషన్ సూచన మేరకు మెడికల్ పీజీ విద్యార్థులకు మూడు నెలల పాటు డీఆర్పీ ప్రోగ్రాం కింద శిక్షణ ఇస్తున్నారు. జిల్లా పరిధిలోని ఏరియా ఆస్పత్రుల్లో ఫీల్డ్ లెవల్లో అనుభవం సంపాదించుకునే విధంగా శిక్షణ ఇస్తున్నట్లు ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.



'భగ'వంతుడా..!



నిర్మానుష్యంగా మారిన వెంకటగిరి రైల్వేస్టేషన్ రహదారి

వేసవి ప్రారంభంలోనే సూరీడు సుర్రు మనిపిస్తున్నాడు. రోజురోజుకీ ఉష్ణోగ్రతల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఇంట్లో ఉన్నా.. బయటకు వెళ్లితే వేసవితాపంతో తల్లిడిల్లాల్సివస్తోంది. ఫలితంగా ఉదయం 11 గంటలు దాటితే రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. 'భగ'వంతుడా.. ఎలా బతకాలి అని జనం తల్లడిల్లుతున్నారు. ఇదీ వెంకటగిరిలో మండే ఎండల పరిస్థితి.

- ఉదయం నుంచే పెరుగుతున్న ఎండల తీవ్రత
- 40 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రత
- బయటకు వెళ్లాలంటే జంకుతున్న జనం
- 11 దాటితే రోడ్లన్నీ నిర్మానుష్యం
- అప్రమత్తతే శ్రీరామరక్ష అంటున్న వైద్యులు

వెంకటగిరి: ఏప్రిల్ ఆరంభం నుంచే భానుడి భగభగలు మొదలయ్యాయి. మొదటి వారంలోనే ఉష్ణోగ్రతలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. సాధారణంగా జిల్లాలో ఏప్రిల్ నాలుగో వారం నుంచి మే నెలలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతుంటాయి. ఈసారి ఏప్రిల్ మొదటివారంలోనే ఉష్ణోగ్రత 40 డిగ్రీలకు చేరింది. ఉదయం 10 గంటల నుంచే సూర్యుడు సుర్రుమంటున్నాడు. మధ్యాహ్నం 11 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకూ ఎండ వేడి తగ్గడం లేదు. దీంతో ప్రధాన రహదారుల్లో సైతం జనాలు కనిపించక నిర్మానుష్యంగా మారుతున్నాయి. వృద్ధులు, చిన్నారులు ఉక్కపోతకు గురై అవస్థలు పడుతున్నారు. అత్యవసర పనులపై వచ్చే వాళ్లు మినహా మిగిలిన వారు గ్రామాల నుంచి పట్టణాలకు రావడం లేదు. ఇప్పుడే ఇలా ఉంటే, ఇక మే నెలలో ఎండలు ఎలా ఉంటాయోనని ప్రజల్లో ఆందోళన నెలకొంటుంది. అత్యవసరం అయితే తప్ప ఎండ లో తిరగవద్దని, కచ్చితంగా తగు జాగ్రత్తలు పాటించి, బయటకు వెళ్లాలని వైద్యులు సూచిస్తున్నారు. ఎండలు రోజు రోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బసోకే అవకాశాలున్నాయని వైద్యులు చెబుతున్నారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు రావద్దని, వచ్చినా నెత్తికి టోపీలు, రుమాలు ధరించాలని సూచిస్తున్నారు.

11 గంటలకే ఇంటి ముఖం పడుతున్న కూలీలు

అన్నదాతలు ప్రస్తుతం ఖరీఫ్ సాగుకు సమాయత్తం అవుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో ప్రధానంగా వేరుశనగ వంటి ఆరుతడి పంటలతోపాటు వరి సాగు చేస్తుంటారు. ప్రస్తుతం వేరుశనగ విత్తే పనులు సాగుతున్నాయి. ఎండల కారణంగా వ్యవసాయకూలీలు ఉదయం 11.00 గంటలకే ఇంటి ముఖం పడుతున్నారు. దీంతో రైతులపై అదనపు భారం పడుతుంది.

వారం రోజుల ఉష్ణోగ్రతలిలా..

తేదీ	నమోదైన ఉష్ణోగ్రత (డిగ్రీల్లో)
1	38
2	41
3	39
4	40
5	40
6	39
7	40

ఉపశమనం కోసం....

ఎండల నుంచి ఉపశమనం పొందేందుకు మధ్యతరగతి ప్రజలు సైతం కూలర్‌లు, ఏసీలను అమర్చుకుంటున్నారు. పలువురు తమ ఇళ్లలో ఉన్న కూలర్‌లు, ఏసీలను మరమ్మతులు చేసుకునే పనుల్లో బిజీగా ఉన్నారు. ఫ్రిజ్‌ల కొనుగోళ్లు పెరిగాయని ఎలక్ట్రానిక్స్ దుకాణదారులు చెబుతున్నారు. ఇక ఎండలో ఎక్కువగా తిరిగేవారు టోపీలు కొనుగోలు చేయడం కనిపిస్తుంది.

జాగ్రత్తలు పాటించాలి



గత ఏడాది కంటే ఈ సారి ఎండలు ఎక్కువగానే ఉండే అవకాశం ఉంది. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అత్యవసరం అయితే తప్ప ఎండల్లో తిరగకపోవడం మంచిది. శీతల పానీయాలు వంటివి కాకుండా నీళ్లు, మజ్జిగ, కొబ్బరినీళ్లు వంటివి ఎక్కువ తాగాలి. చిన్నారులు, వృద్ధులు గర్భిణులపై ఎండల ప్రభావం అధికంగా ఉంటుంది. వారు తగిన జాగ్రత్తలు పాటించాలి. ఎలాంటి ఇబ్బందులున్నా వైద్యులను సంప్రదించాలి.

- ఎస్‌కే జిలానీబాషా,
ప్రభుత్వ వైద్యాధికారి, వెంకటగిరి

టీడీపీ హయాంలో స్కామ్‌లు...
జగన్ హయాంలో స్కీమ్‌లు



వెంకటగిరి: మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



దక్కిలి:తిరుణాళ్ల ఏర్పాట్లపై సమీక్షిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి: టీడీపీ హయాం అంతా స్కామ్‌లతో సాగిందని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హయాం స్కీమ్‌లు (పథకాలు)మయంగా ఉందని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలోని 7వ వార్డులో జగనన్నే మా భవిష్యత్, నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గృహసారథులతో కలిసి పలు ఇళ్లకు తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను గురించి వివరించారు. కార్యక్రమంలో ఎస్వీబీసీ చైర్మన్ సాయికృష్ణ యాచేంద్ర, మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్లు సీహెచ్ ఉమామహేశ్వరి, ఎస్ బాలయ్య, ధనియాలరాధమ్మ, పూజారి లక్ష్మి, చిట్టేటి హరికృష్ణ, నక్కా వెంకటేశ్వరరావు, ఎల్ కోటీశ్వరరావు, పీ జయప్రకాష్‌శెట్టి, కే శ్రీనివాసులురెడ్డి, నాగయ్య పాల్గొన్నారు.

ముస్లింల భవితకు సీఎం జగన్ చేయూత

రాష్ట్రంలో ముస్లింల ఉజ్వల భవితకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 4 శాతం రిజర్వేషన్లు, వైఎస్సార్ పెళ్లి కానుక, ఇమామ్, మౌజన్లకు గౌరవవేతనాలు వంటి కార్యక్రమాలతో చేయూతనందిస్తున్నారని నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. రంజాన్ మాసం సందర్భంగా స్థానిక జామియామసీదులో ముస్లింలకు శుక్రవారం నేదురుమలి రామ్‌కుమార్ రెడ్డి ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ముస్లిం మతపెద్దలు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని ఆశీర్వదించారు. ముస్లిం మతపెద్దలు జావిద్, ఇమామ్, రఫీ, బాషు, మహ్మద్ సిరాజ్, యస్దానీబాషా, జిల్లా వతాజ్, బాబూలాల్, అహ్మద్, జావిద్‌మౌలానా పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయాలి

దక్కిలి: దేవునివెల్లంపల్లి స్తంభాలగిరీశ్వరయ్యస్వామి ఆలయంలో ఈ నెల 9 నుంచి 12వ తేదీ వరకు జరగనున్న తిరుణాళ్లను జయప్రదం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. దేవునివెల్లంపల్లి ఆలయ ప్రాంగణలో శుక్రవారం తిరుణాళ్ల ఏర్పాట్లకు సంబంధించి అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ నర్రావుల ప్రకాశం నాయుడు, జెడ్పీటీసీ సభ్యురాలు కలిమిలి రాజేశ్వరి, ఎంపీపీ గోను రాజశేఖర్, మండల ఉపాధ్యక్షుడు గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ చింతల శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ చింతపూడి సుజాత, వైఎస్సార్‌సీపీ నాయకులు వేణు నాయుడు, నారాయణరెడ్డి, మల్లిరెడ్డి పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

సైదాపురం: మండలంలోని అనంతమడుగు సచివాలయ పరిధిలో శనివారం మధ్యాహ్నం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు సచివాలయ కన్వీనర్ శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి హాజరవుతారన్నారు. అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వైభవంగా సంగమేశ్వరస్వామి గ్రామోత్సవం

కోట: గూడలిలో కామాక్షీదేవి సమేత సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజైన శుక్రవారం స్వామివారి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి నిత్యకైంకర్యాలు జరిపారు. కార్తీకశర్మ ఆధ్వర్యంలోని అర్చక బృందం స్వామి, అమ్మవార్లకు విశేషాలంకరణ చేసి శేషవాహనంపై కొలువుదీర్చి పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమాలకు లింగంగుంట సుందర రామయ్య కుటుంబ సభ్యులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నాయుడుపేటటౌన్: నాయుడుపేట, తుమ్మూరులో విద్యుత్ సబ్‌స్టేషన్ల మరమ్మతులు కారణంగా శనివారం సాయంత్రం నుంచి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆ శాఖ డీఈఈ ఆర్ శేఖర్ శుక్రవారం తెలిపారు. శనివారం సాయంత్రం 3 నుంచి 6 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. దీంతో నాయుడుపేటలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఈ అంతరాయానికి వినియోగదారులు, రైతులు, ప్రజలు అధికారులకు సహకరించాలని డీఈఈ శేఖర్ కోరారు.

సీఎంకు అండగా నిలుద్దాం



రాపూరు: సిద్ధవరంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



ఓజిలి: ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఉచ్చూరు హరినాథ్‌రెడ్డి



కలువాయి: జగనన్నే మా భవిష్యత్తు స్టిక్కర్ అందజేస్తున్న అనిల్‌కుమార్ రెడ్డి

ఓజిలి: రాష్ట్ర ప్రజలంతా సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలుద్దామని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు ఉచ్చూరు హరినాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని మానమాలలో శుక్రవారం మా భవిష్యత్తు నీవే జగనన్న కార్యక్రమాన్ని ప్రారంభించి ఇంటింటికీ కరపత్రాలను అందజేశారు.సచివాలయ కన్వీనర్ కల్లూరు సోమశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరూరులో..

చిట్టమూరు: మండలంలోని ఆరూరులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. ఆరూరు పెద్దదళితవాడలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి, జగనన్నే మా నమ్మకం స్టిక్కర్లు అంటించారు.

రాపూరులో..

రాపూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా ప్రారంభించారు. సిద్ధవరంలో కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రతి ఇంటికీ వెళ్లి పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణ రెడ్డి, పార్టీ మండల మాజీ కన్వీనర్ కలపాటి మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కయ్యూరు మురళీమోహన్‌రెడ్డి, నాయకులు రమణారెడ్డి, హరనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

సైదాపురంలో..

సైదాపురం: మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని జేసీఎస్ కన్వీనర్, మాజీ ఎంపీపీ మన్నారపు రవికుమార్ యాదవ్ తెలిపారు. సైదాపురంలో శుక్రవారం వలంటీర్లు, గృహసారథులకు జగనన్నే మన భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి సంబంధించిన సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శారద, ఉపసర్పంచ్ శివకుమార్, నేతలు సుధీర్, అనిల్, వెంకటేశ్వర్లు, రమేష్, మల్లారపు పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

చవటపల్లిలో..

కలువాయి: మండలంలోని చవటపల్లెలో శుక్రవారం జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమాన్ని కలువాయి జెడ్పీటీసీ సభ్యులు బి.అనిల్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఎంపీపీ ఆర్.లక్ష్మీదేవి, ఉపాధ్యక్షుడు పంగా పెంచల నరసారెడ్డి, సర్పంచ్ రాధయ్య తదితరులు పాల్గొన్నారు. కలువాయిలో ఏఎంసీ చైర్మన్ చల్లా రఘురామిరెడ్డి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మేకపాటి వెంకటనరసారెడ్డి, పిడుగు కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సైదాపురం: కిట్లు అందజేస్తున్న రవికుమార్



చిట్టమూరు: ఆరూరులో జగనన్న మా భవిష్యత్ బుక్‌లెట్ అందజేస్తున్న గృహసారథులు

ప్రజల అండదండలే జగనన్నకు శ్రీరామరక్ష



జగనన్నే మా భవిష్యత్తు పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి, నాయకులు

నాయుడుపేటటౌన్: ప్రజల అండదండలే సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి శ్రీరామరక్ష అని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. నాయుడుపేటలోని డీఎస్‌ఆర్ కల్యాణ మండపంలో శుక్రవారం సుళ్లూరుపేట నియోజవర్గంలోని ఆరు మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులతో కలసి మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు, తొలుత దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాయుడుపేట జేసీఎస్ కన్వీనర్ చదలవాడ కుమార్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి దువ్వూరు బాలచంద్రారెడ్డి, పార్టీ మండల కన్వీనర్లు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, మారబత్తిన సుధాకర్, కోళవి రఘు, మున్సిపల చైర్మన్లు కటకం దీపిక, దబ్బల శ్రీమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ వెంకటకృష్ణారెడ్డి, నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, ఓట్టూరు కిషోర్ యాదవ్, రఘునాయుడు, కలికి మాధవరెడ్డి, కటకం జయరామయ్య, గంధవల్లి సిద్ధయ్య, కరింబాయ్ చెంచయ్య, దారా రవి, పాపాడి చంద్రారెడ్డి, ఎంపీపీలు ధనలక్ష్మి, పీ శేఖర్ రెడ్డి, ఈదా రత్నశ్రీ, తదితరులు పాల్గొన్నారు.



స్టిక్కర్ అతికిస్తున్న ఎమ్మెల్యే సంజీవయ్య

ఇంటింటా వెళ్లి మా నమ్మకం నువ్వే జగన్

పట్టణంలో రాజగోపాలపురం వీధిలో శుక్రవారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యేతోపాటు నేతలు, ప్రజా ప్రతినిధులకు స్థానికులు గజమాలలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గతంలో టీడీపీ హ యంలో బాబు చెప్పిన మోసపురిత హామీలతో ప్ర జలను వంచించిన విషయం గురించి వివరించారు.

టీడీపీ కుట్రలను తిప్పి కొట్టాలి



గూడూరు: చలివేంద్రాన్ని ప్రారంభించి, మజ్జిగ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

చిల్లకూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అందించే సంక్షేమ పథకాలపై టీడీపీ చేసే కుట్రలను ప్రతి ఒక్కరూ తిప్పి కొట్టాలని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు పిలుపునిచ్చారు. చిల్లకూరులోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నియోజకవర్గంలో ఎలా ముందుకు తీసుకెళ్లాలనే విషయంపై నియోజకవర్గంలోని అన్ని మండలాలు, పట్టణ కన్వీనర్లు, నాయకులతో సమీక్షించారు. అంతకుముందు చిల్లకూరు బిట్-1లో కార్యక్రమాన్ని ప్రారంభించి, ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేసి, ప్రభుత్వం ద్వారా అందించే సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయన్న విషయాలను తెలుసుకోవడంతో పాటుగా ప్రభుత్వం సంధించిన ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాబట్టి వారితో మిస్‌డ్ కాల్ చేయించి, సీఎం జగనన్న కృతజ్ఞతలు వినిపించేలా చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ వరకు చేపడుతున్న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. టీడీపీ కొత్త ఎత్తుగడలను వేస్తూ ప్రజలను తప్ప దారి పట్టించేలా పలు కుయుక్తులు పన్నుతుందని, ఇందులో చంద్రబాబుది అందవేసిన చేయి అని, దీనిపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. పొరపాటు జరిగితే రాష్ట్రంలోని పేదలకు ఆర్థికంగా అండ లేకుండా పోతుందని, దేశంలో మరో అసమానతలు ఉండే రాష్ట్రంగా ఏపీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ, ఏఎంసీ చైర్‌పర్సన్ ఓడూరు యమునమ్మ, నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

గూడూరు: వేసవిని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు పేర్కొన్నారు. పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద డాక్టర్ వైఎస్సార్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం మజ్జిగ చలివేంద్రాన్ని ఎమ్మెల్యేతోపాటు, స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ప్రజలకు మజ్జిగను పంపిణీ చేశారు. అంతకు ముందుగా దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బీ శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి నాశిన నాగులు, బట్టా గోపీయాదవ్, వాకాటి శ్రీధర్‌రెడ్డి, మురళి, గోపాల్‌యాదవ్, డీ సురేంద్రబాబు, శ్రీనివాసులు, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

రథోత్సవం.. భక్తి పారవశ్యం

గూడూరు: జై శ్రీరాం..జై శ్రీరాం అంటూ రథం లాగుతూ భక్తులు భక్తి పారవశ్యంలో మునిగితేలారు. స్థానిక కోనేటిమిట్టలోని సీతారామంజనేయస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సీతారాముల రథోత్సవం కనుల పండువగా సాగింది. శుక్రవారం ఉదయం స్వామి, అమ్మవార్లకు విశేషాలంకరణ చేసి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సీతారాములను రథంలో కొలువుదీర్చి పుర వీధుల్లో వైభవంగా ఊరేగించారు. రథాన్ని లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. పలు కూడళ్లలో భక్తులు వారికి నైవేద్యాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లూరు శ్రీనివాసులు, ధర్మకర్తలు పాల్గొన్నారు.



పురవీధుల్లో వైభవంగా సాగుతున్న రథోత్సవం

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే



గూడూరు: ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

గూడూరు: పట్టణంలోని పలు చర్చిల్లో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్‌లు మాట్లాడుతూ మానవాళి పాపాలను తొలగించేందుకు ఆయన శిలువ వేసుకుని మరణించారన్నారు.

దొరవారి సత్రంలో..

దొరవారిసత్రం: మండలంలోని పలు చర్చిల్లో శుక్రవారం గుడ్‌ఫ్రైడే భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆయా ప్రాంతాల్లోని పాస్టర్లు గుడ్‌ఫ్రైడే గురించి సందేశం ఇచ్చారు.

పెళ్లకూరులో..

పెళ్లకూరు: పలు చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. లోకరక్షకుడైన ఏసుక్రీస్తు మానవులను పాపం నుంచి విడుదల చేయడానికి భూలోకానికి వచ్చి శిలువ వేయించుకున్నారని, తద్వారా ప్రతి ఒక్కరికి పాపక్షమాపణ కలిగిందని సంఘ కాపరులు తెలిపారు.

రాపూరులో ..

రాపూరు: మండలంలోని పలు చర్చిల్లో శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో రెవరెండ్ విజయ్ భాస్కర్, నరసయ్య, జయరావు, కల్యాణి పాల్గొన్నారు.

ఓజిలిలో..

ఓజిలి: మండలంలోని పలు గ్రామాలలో గుడ్‌ఫ్రైడే ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఓజిలి, ఆర్మేనుపాడు, కురుగొండ, మానమాల గ్రామాల్లో క్రైస్తవులు ఆయా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

చిల్లకూరులో..

చిల్లకూరు: మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న సౌత్ ఆంధ్ర లూథరన్ చర్చిలతో పాటుగా ఇతర సంఘాలలోనూ శుక్రవారం గుడ్‌ఫ్రైడే జరుపుకున్నారు. ఆయా సంఘాల్లో సంఘ కాపరులు, ప్రత్యేక ఆహ్వానితులు ఏసు క్రీస్తు ప్రభువు శిలువ పై పలికిన ఏడు మాటలను విశదీకరించారు.

నాయుడుపేటలో..

నాయుడుపేటటౌన్: మండలంలోని క్రైస్తవులు శుక్రవారం గుడ్ ఫ్రైడే జరుపుకున్నారు. మండలంలోని పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.